క్లుప్తంగా

ఎస్ఐకి ఘన సన్మానం



మరికల్: మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మురళిని గురువారం పలు రాజకీయ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకోసం ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరన్న, రామకృష్ణ, హరిష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ధన్వాడలో..



ధన్వాడ: మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వి.రమేష్‌ను గురువారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయను కలిసి వివరాలను తెలియజేశారు. పార్టీ తరపున పోలీస్‌లకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, ఆనంద్‌గౌడ్, వెంకట్‌రాములు, రామచంద్రయ్య, రాఘవేందర్‌రెడ్డి, రహమాన్‌ఖాన్, వెంకట్‌రాములు, నరేందర్, గోపి తదితరులు ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



కోస్గి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద గురువారం ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించారు. కంటి వైద్యనిపుణుడు భాస్కర్‌గౌడ్ 60మందికి పరీక్షించగా 35మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని రాంరెడ్డి కంటి ఆస్పత్రికి పంపించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెజ్జు వెంకట్‌రాములు, కోశాధికారి కోటాల శంకర్, ట్రెజరర్ మహేందర్‌గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మాగనూర్: మండలంలోని కొత్తపల్లి శివారులో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన వారు ఇచ్చిన సమాచారంమేరకు స్థానిక ఎస్ఐ మల్లేష్ తన సిబ్బందితో కలిసి దాడులు చేయగా పేకాట ఆడుతూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. అదేవిధంగా వారి వద్ద రూ. 2710 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. మిగితా నలుగురు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ విషయంపై కేసున మోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ సమావేశానికి తరలిరండి

నర్వ: నేడు మక్తల్ పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. వెంకటేశ్వర్ కన్వెన్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1గంటకు సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆలవెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్ హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, ఆయాగ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పద్మశ్రీ కొండప్పకు సన్మానం



దామరగిద్ద: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించి అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డు పొందిన దాసరి కొండప్పను ఎస్సీ ఉప కులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య పేట జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ శాలువాతో సన్మానించారు. ఆయన బుర్రవీణా కళా నైపుణ్యంతో అవార్డు రావడం జిల్లాకు గర్వకారణమన్నారు.

నేడు అజ్మీర్ చాదర్ ఊరేగింపు

అమరచింత: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం అజ్మీర్ చాదర్ ఊరేగింపు నిర్వహిస్తున్నామని జామీయా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ తెలిపారు. చాదర్ ఊరేగింపులో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, టీపీసీసీ గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్ పాల్గొంటున్నారని వెల్లడించారు.

గ్రామాలకు ప్రత్యేకాధికారులు



నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ

నారాయణపేట రూరల్: గ్రామాలను పాలిస్తున్న సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 280గ్రామాలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మండలస్థాయి అధికారులను ఇన్‌చార్జీలుగా నియమిస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆదేశాలు జారీ చేశారు. నారాయణపేట మండలంలో 28 పంచాయతీలకుగాను కోటకొండకు రాములు (ఆర్‌అండ్ బీడీఈ), కొల్లంపల్లికి వెంకటయ్య (ఎంపీడీఓ), జాజాపూర్‌కు నర్సింగ్‌రావు (పీఆర్ ఏఈ), తిర్మలాపూర్‌కు బాలాజి (ఎంపీఓ), అభంగాపూర్‌కు శశికిరణ్ (ఆర్ డబ్ల్యూ ఏఈ), అప్పిరెడ్డిపల్లికి విష్ణుతేజ (ఆర్ అండ్ బీఏఈ), బొమ్మన్‌పాడుకు ఖలీద్ అహ్మద్ (ఐబీ ఏఈ), పేరపళ్లకు రాము (ఆర్‌డబ్ల్యూఎస్ గ్రిడ్ ఏఈ), భైరంకొండకు శరత్‌చంద్ర (ఎంఏఓ), శేర్నపల్లికి సీ.నారాయణ (డీటీ), బండగొండకు అనిరుద్ ఆచార్య (వెటర్నరీ డాక్టర్), సింగారంకు శోభారాణి (ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్), చిన్నజట్రంకు వెంకటేశ్వరమ్మ (ఐసీడీఎస్ సూపర్‌వైజర్), అమ్మిరెడ్డిపల్లికి ప్రతాప్‌రెడ్డి (ఎంఆర్ఐ), జలాల్‌పూర్‌కు శ్రీనివాసులు (ఏఆర్ఐ), ఎక్లాస్‌పూర్‌కు నసిరోద్దున్ (ఏపీఎస్ఓ), శ్యాసన్‌పల్లికి చంద్రమోహన్ (తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్), అంత్వార్‌కు మధుసూదన్ (సీనియర్ అసిస్టెంట్), బోయిన్‌పల్లికి రాములు (ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్), అప్పక్‌పల్లికి శ్రవంతి (వెటర్నరీ అసిస్టెంట్), మీదితండాకు శ్రీలత (సీడీపీఓ), మేకహన్మాన్‌తండాకు అనంతరావు (డీపీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్), లక్ష్మీపూర్‌కు కృష్ణశ్రీ (వెటర్నరీ అసిస్టెంట్), బోయిన్‌పల్లితండాకు శ్రీనివాస్ (ఏపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్), ఊటకుంటతండాకు పార్వతి (ఐసీడీఎస్ సూపర్‌వైజర్), పిల్లిగుండ్లతండాకు ప్రణీత (ఏఈఓ), వత్తుగుండ్లతండాకు ప్రశాంతి (ఏఈఓ), లింగంపల్లికి ప్రకాష్ (ఏఈఓ)లను కేటాయించారు.

ఊట్కూరు: మండలంలోని 23గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను గురువారం కలెక్టర్ ఆదేశాలను మేరకు ఏర్పాటుచేశారు. ఊట్కూర్ పంచాయతీకి ఎంపీడీఓ రమేష్, పులిమామిడికి ఏఈ జగత్‌చంద్ర, పెద్దపత్రం ఎంపీఓ రాజు, బిజ్వార్ వెంకటేష్, చిన్నపొర్ల ఏఓ గణేష్‌రెడ్డి, నిడుగుర్తి డీటీ సురేష్, పెద్దపొర్ల వెంకటప్ప, పగిడిమారి సూపరింటెండెంట్ కొండన్న, ఎడివెల్లి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, తిప్పరాసిపల్లి సీనియర్ అసిస్టెంట్ విష్ణు, అమిన్‌పూర్ ఆర్ఐ వెంకటేష్, మల్లేపల్లి ఆర్ఐ శ్రవణ్‌కుమార్, అవుసలోనిపల్లి ఏపీఎం నిర్మల, కొల్లూరు గీత, మొగ్దంపూర్ ప్రసన్నసుమతి, ఓబులాపూర్ సంతోషి, కొత్తపల్లి సాయిసుధ, సమస్తాపూర్ నందిని, ఎర్గట్‌పల్లి స్వరూప, లక్ష్మీపల్లి అరవింద్, నాగిరెడ్డిపల్లి చరణ్‌లను ప్రత్యేకాధికారులుగా నియమించారు.

మాగనూర్: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో గ్రామాల వారీగా కలెక్టర్ అధికారులను కేటాయించారు. మాగనూర్‌కు పంచాయతీరాజ్ ఏఈ విలోక్, నేరడగంకు ఇన్‌చార్జి ఎంపీడీఓ జైపాల్‌రెడ్డి, కొత్తపల్లి డీటీ అమీర్, వడ్వాట్ ఇరిగేషన్ ఏఈఈ వకీల్‌అహ్మద్, కోల్వార్ స్వర్ణలత, మందిపల్లి వెంకట్రాములు సీనియర్ అసిస్టెంట్ ఎంపీడీఓ కార్యాలయం, అడవిసత్యారం నందకిషోర్ సీనియర్ అసిస్టెంట్ పీహెచ్‌సీ మాగనూర్, ఓబ్లాపూర్ ఆర్ఐ శ్రీశైలం, పర్మన్‌దొడ్డి వెంకటేష్‌గౌడ్ ఎంపీహెచ్ఎస్, అమ్మపల్లి వినయ్ వెటర్నరీ, గురువ లింగంపల్లి రవీందర్ సీనియర్ అసిస్టెంట్ ఈఈ పీఆర్, బైరంపల్లి హరిష్ ఏఈఓ , నేరడగందొడ్డి ప్రవీణ్ ఏఈఓలు నియమితులైయ్యారు.

ధన్వాద: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో గ్రామాల వారీగా కలెక్టర్ అధికారులను కేటాయించారు. ధన్వాడ పంచాయతీకి ఎంపీడీఓ విజయలక్ష్మి, కిష్టాపూర్‌కు ఏఈ పీఆర్ ప్రవీణ్‌కుమార్, గోటూర్‌కు ఎంపీఓ వెంకటేశ్వర్లు, కొండాపూర్‌కు డీటీ గాయత్రి, మందిపల్లి సూపరింటెండెంట్ శ్రీనివాసులు, రామకిష్టాయిపల్లి సీనియర్ అసిస్టెంట్ తులసి, చర్లపల్లి శ్రీనివాసులు, కంసాన్‌పల్లి ఎంఆర్ఐ మల్లేష్, పాతపల్లి సూపర్‌వైజర్ చంద్రకళ, పాతతండా ఏఈఓ వెన్నెల, తోలగుట్టతండా వాహిద, బుద్దమర్రితండా శివకుమార్, మడిగెలములతండా భరద్వజ్, మంత్రోన్‌పల్లి బాలకృష్ణ, దుడుగుతండా అనితలను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

గ్రామాల ప్రత్యేక అధికారులు వీరే..

మరికల్: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో గ్రామాల వారీగా కలెక్టర్ అధికారులను కేటాయించారు. మరికల్ పీఆర్ డీఈ నరేందర్, కన్మనూర్ ఎంపీడీఓ శ్రీనివాస్, తీలేర్ ఏఈ వెంకటేష్, మాధవరం ఎంపీఓ మాధవి, పెద్దచింతకుంట ఆర్ డబ్ల్యూ ఏఈ ఉదయ్, చిత్తనూర్ సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, జిన్నారం సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎలిగండ్ల ఏఎస్ఓ బాలకృష్ణారెడ్డి, పూసల్‌పహాడ్ ఏఆర్ఐ సుధాకర్‌రెడ్డి, అప్పంపల్లి ఎంఆర్ఐ శ్రీశైలం, రాకొండ సూపర్‌వైజర్ మహేశ్వరీ, బూడ్యాగానితాండ వెటర్నరీ ఆఫీసర్ వాసుదేవుడు, పల్లెగడ్డ వెటర్నరీ ఆఫీసర్ చిన్నరాయుడు, పస్పుల ఎంపీహెచ్ఈఓ అరవింద్, వెంకటాపూర్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లును నియమించారు

మద్దూరు, కొత్తపల్లి మండల్లాలో..

కోస్గి (మద్దూరు): గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు ప్రత్యేకాధికారుల జాబితాను ఉన్నత అధికారులు గురువారం విడుదల చేసినట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మద్దూరు, కొత్తపల్లి రెండు మండలాల్లోని 49 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా మద్దూరు పీఆర్ డిప్యూటీ బాబురావు, రెనివట్లకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీఎస్. నాగబాబు, దోరేపల్లికి ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, నిడ్జింతకు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, పల్లెర్లకు పీఆర్ ఏఈ ఆంజనేయులు, భూనీడ్‌కు ఎంపీఓ విజయలక్ష్మి, నందిపాడ్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చెన్నయ్య, కొమ్మురుకు ఎంపీడీఓ సుపరింటెండెంట్ కృష్టారావు, దమ్‌గాన్‌పూర్‌కు సీనియర్ అసిస్టెంట్ నార్యానాయక్, చింతల్‌దిన్నే ఏఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, కొత్తపల్లికి ఎంఆర్ఐ అమరేందర్ శెట్టి, చెన్నారెడ్డిపల్లికి సీనియర్ అసిస్టెంట్ నర్సింహులు, దుప్పట్‌గట్‌కు సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరమ్మ, ఖాజీపూర్‌కు ఎఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, అప్పిరెడ్డిపల్లికి సీడీపీఓ రోజా, నాగిరెడ్డిపల్లికి సీనియర్ అసిస్టెంట్ ఆశాజ్యోతి, భీంపూర్‌కు సూపర్‌వైజర్ నీలాబాయి, నాగంపల్లికి సూపర్‌వైజర్ రాధిక, తిమ్మారెడ్డిపల్లికి సూపర్‌వైజర్ రూప, కొత్తపల్లితాండాకు సూపర్‌వైజర్ సరోజా, లక్కయిపల్లికి హైడ్రాలజీ అసిస్టెంట్ రవికుమార్, హన్మనాయక్‌తాండాకు ఆర్‌డీఓ అసిస్టెంట్ అంజిలమ్మ, పల్లెగడ్డతాండాకు సీనియర్ అసిస్టెంట్ నీర్జాన్, సాపన్‌చెరువుతాండాకు సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను, పెద్దపూర్‌కు సీనియర్ అసిస్టెంట్ సంగీతరావు, మేడికుంటతాండాకు సీనియర్ అసిస్టెంట్ సుల్తాన్, పెద్దతాండాకు ఏఈఓ అనంద్, అచ్చంపల్లికి ఏఈఓ శివనాయక్, సీత్యానాయక్ తాండాకు ఏఈఓ మోహన్‌రెడ్డి, పోర్లకుంటతాండాకు ఏఈఓ అంజమ్మ, చంద్ర్యనాయక్‌తాండాకు జూనియర్ అసిస్టెంట్ మోలాలీ ప్రకటించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం



నార్లోనికుంట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నార్లోనికుంట్లలో పంచాయతీ భవనం, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రజలకు అందించిందని, త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రోజే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఇప్పటికే కేవలం అరవై రోజులు మాత్రమే అయ్యిందని ఇంకా సమయం ఉన్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

మండలంలోని చిన్నరాజమూర్‌లో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వారు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని హైమాస్ట్ లైట్లను ప్రారంభించి సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రామాంజనేయులు, జయమ్మ, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, భరత్, గోవర్ధన్, గోపాల్, ఫారూఖ్, ఉసేనప్ప, చందుగౌడ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి' ప్రజావేదిక

మాగనూర్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథకం 13వ సామాజిక తనిఖీ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఏపీఓ సత్యప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డీఆర్‌డీఓ గోపాల్‌నాయక్ హాజరవుతారని, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా పాల్గొనాలని ఆయన కోరారు.

నర్వ మండలం నుంచి..

నర్వ: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి సీడబ్ల్యూసీ ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర మూడో రోజు శుక్రవారం రాయికోడ్ నుంచి ప్రారంభమవుతుందని మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ తెలిపారు. ఉదయం రాయికోడ్ నుంచి ప్రారంభమై రాజుపల్లి, పాథర్చేడ్, మీదుగా నర్వ మండల కేంద్రానికి చేరుకుంటుందన్నారు. ఈ పాదయాత్రకు మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

నారాయణపేట రూరల్: స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన శ్రీసాయి స్కూల్ వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు నాగురావునామాజీ, రూపా నాయకులు రుద్రసముద్రం రాములు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.. చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో యాజమాన్యసభ్యులు శేషమ్మ, గోపాల్‌రెడ్డి, సురేంద్రనాథ్, మురళీధర్, రేఖ, ప్రిన్సిపాల్ బాలప్ప, టీచర్లు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలకు నైపుణ్య శిక్షణ తరగతులు



శిక్షణలో మేస్త్రీలు

మరికల్: మండలంలోని పెద్దచింతకుంట రైతువేదిక వద్ద గురువారం లేబర్ శాఖ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు నైపుణ్య శిక్షణ తరగుతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు శివశంకర్, గంగధర్‌గౌడ్ మాట్లాడుతూ.. 15రోజుల పాటు జరిగే శిక్షణ కాలంలో మేస్త్రీలకు పనులు చేసే విధానంలో నైపుణ్యాలు, మెలుకువలు నేర్పించనున్నట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి 15రోజులకుగాను ఒక్కోక్క కార్మికుడికి రూ. 4500 ఎస్‌పీసీ ద్వారా సర్టిఫికేట్‌తో అందజేస్తామన్నారు.

సమ్మె నోటీస్ అందజేత



కర్ని పీహెచ్‌సీలో డాక్టర్ తిరుపతికి సమ్మెనోటీస్ అందజేస్తున్న గోవిందురాజ్

మక్తల్: ఈనెల 16న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ మండల కన్వీనర్ గోవింద్‌రాజు గురువారం ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ సరోజిని మట్ట, కర్ని పీహెచ్‌సీలో డాక్టర్ తిరుపతికి సమ్మెనోటీస్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమ్మెలో కార్మికులు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడంపై కార్మికులు పర్మినెంట్ కాకుండా అన్యాయానికి గురవుతున్నారన్నారు. అలాగే అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలకు రూ. 26వేల వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంజుల, రాధా, సుధా, చంద్రకళ, గోవిందమ్మ, రాధిక, శ్రీలత, గోవిందమ్మ, ఇందిరా, యశోధ, అమీనా బేగం, లక్ష్మి, పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



స్కూల్‌లో మాట్లాడుతున్న శ్రీదేవి

నారాయణపేట రూరల్: మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కలిగి ఉండాలని షీ-టీం ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, 1930 మహిళా హెల్ప్‌లైన్ నంబర్, 87126 70398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం వేణుగోపాల్, టీచర్లు, షీటీం సభ్యులు బాలరాజు, నవీనా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రభుత్వ భూముల గుర్తింపు



వర్కూర్‌లో హద్దులు గుర్తిస్తున్న సర్వే, రెవెన్యూ అధికారులు

మాగనూర్: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల గుర్తింపు పనులను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సతీష్‌కుమార్ తెలిపారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని రాష్ట్ర అధికారులు సూచించిన నేపథ్యంలో పలు గ్రామాల్లో సర్వేచేసి ప్రభుత్వ భూముల్ని గుర్తిస్తున్నామన్నారు. గురువారం ఆర్ఐ శ్రీశైలం సర్వయర్ మండలంలోని వర్కూర్‌కు సంబంధించి సర్వే నంబర్ 69, 449లో ఉన్న ప్రభుత్వభూములకు హద్దులు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, సర్వయర్ జయశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



శ్రీనివాసులును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

నారాయణపేట రూరల్ : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన పీ. శ్రీనివాసులును మంగళవారం ఆ పార్టీ నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని, అందరిని కలుపుకుని వెళి, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పాలమూరు పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్నచోట బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రఘురామయ్యగౌడ్, రతంగపాండురెడ్డి, భాస్కర్, వెంకట్రాములు, నర్సింహులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం



నారాయణపేటలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్‌రెడ్డి

నారాయణపేట రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లకు సన్మానం చేశారు. ఐదేళ్లపాటు గ్రామాల అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. ఇంకా చేపట్టిన పనులకు రావాల్సిన బిల్లులు వెంటనే ప్రభుత్వం అందించాలని కోరారు. శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటయ్య, సూపరింటెండెంట్ శోభారాణి, జెడ్పీటీసీ అంజలి, వైస్ ఎంపీపీ సుగుణ, కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఊట్కూరు: సమస్తాపూర్‌లో సర్పంచ్ పదవీకాలం పూర్తికావడంతో సర్పంచ్, వార్డు సభ్యులకు గురువారం గ్రామస్తులు సన్మానం నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, గ్రామస్తులు ఎల్లప్ప, నర్సింహులు, రాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని కున్సీగ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ శంకరమ్మఆంజనేయులుగౌడ్, వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మణెమ్మ బాల్‌రాజ్, వార్డు సభ్యులు సిద్దలింగారెడ్డి, మహాదేవప్ప, గీత, అశోక్‌గౌడ్, శరణబసవ, సాంబశివ, మారెమ్మ, కర్రెమ్మ, హన్మవ్వ, పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: ఐదేళ్ల పరిపాలనలో గ్రామం కోసం చేసిన అభివృద్ధి సేవలను మరువలేమని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పెద్దచింతకుంట రైతువేదిక వద్ద గురువారం ఏర్పాటుచేసిన సన్మానసభలో గ్రామస్తులు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి శైలజ, భగవంత్‌రెడ్డి, తిమ్మన్న, సంతోష్, దేవేందర్‌గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో సర్పంచ్, వార్డుసభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కోస్గి: మండలంలోని హన్మన్‌పల్లి గ్రామ పంచాయతీ పాలక మండలికి బీజేపీ కొడంగల్ నియోజకవర్గ కో కన్వీనర్ కొటకొండ రాము గురువారం సన్మానించారు. 5 సంవత్సర కాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేయడం అభినందిచదగ్గ విషయమన్నారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ వసంత, వార్డు సభ్యులకు ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మరికల్‌లో సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు



కృష్ణాలో..



కోస్గిలో..

మొసలి కలకలం



గట్టుపైకి వచ్చిన మొసలి

మాగనూర్: మండలంలోని తళంకేరి ఊర చెరువులో మొసలి ఉందని కలకలం రేగింది. గ్రామస్తులు గురువారం మధ్యాహ్నం సమయంలో చెరువులో పశువులకు మొసలి కనిపించడంతో గట్టు మీదకు పరుగులు తీశాయి. చెరువులో నీరు తక్కువగా ఉన్నాయని ఫారెస్టు అధికారులు మొసలిని బంధించి మరో చోట్టుకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఫారెస్టు అధికారి నీలేష్‌ను సంప్రదించగా, తళంకేరి గ్రామ చెరువులో మొసలి ఉన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చెరువును సందర్శించి మొసలిని పట్టుకోవడానికి వీలైతే పట్టుకున్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని తెలిపారు. అంతవరకు ప్రజలు ఎవరూ చెరువువైపుకు వెళ్లొద్దని సూచించారు.

3న చలో ఢిల్లీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కొత్త జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం ప్రకటనలో తెలిపారు. బీజేపీ అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకించాలని, లౌకిక, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని, అబద్దపు, అరాచక, ఉన్మాదాన్ని అంతం చేద్దమని పిలుపునిచ్చారు.